


కటకటాల వెనక. కమ్మీలు లెక్కపెడుతూ. కాలం గడప వలసిన కోటిగాడు. స్వేచ్ఛగా వీధు లంబడి తిరగడం అందర్నీ ఆశ్చర్యపరిచింది! సత్యాన్ని బాగా ఎరిగిన నా లాంటి స్నేహితుల్ని అయోమయంలో ముంచివేసింది! —

సత్యం నా బాల్య మిత్రుడు. అన్యాయాల్ని సహించడం, అక్రమాల్ని ఎదుర్కోకుండా వుండడం వాడికి చేతకాదు. అన్నయినా. తమ్ముడయినా, ఎంత ఆత్మ బంధువయినా వాడు క్షమించడు. 'తప్పు చేసినవాడు తప్పక శిక్షింపబడాలి! క్షమించడ మనేది అన్యాయాలని సమ్మతించడమే అవుతుంది.' అనేవాడు సత్యం. ఒక్కొక్కప్పుడు కాస్త మొండుకుగా కనిపించేవాడు. ఒక్కొక్కప్పుడు వాడి వూహలు చాలా చిత్రంగా వుండేవి. ఏమైతేనేం వాడి 'ఆర్గ్యుమెంట్స్' లో నీతి, నిజాయితీ వుండవని ఒప్పుకోకతప్పదు. న్యాయంకోసం వాడు ప్రాణాన్ని యిచ్చేందుకు సిద్ధం. జాలి. కరుణా వాడిలో మచ్చుకయినా కనిపించేవి కావు. సత్యం మామూలు మనిషికాదు. వాడ వ్యక్తిత్వంలో ఏదో ప్రత్యేకత వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే వాడు నిప్పులాంటి మనిషి!

అలాంటి సత్యం కోటిగాడ్ని స్వేచ్ఛగా విడిచి పెట్టాడంటే ఆశ్చర్యపడకుండా ఎలా వుండగలం? వాడి వ్యక్తిత్వాన్ని గురించి చెప్పేముందు. వాడి జీవితంలోని ఒకటి రెండు సంఘటనల్ని ఏకరువు పెట్టడం అనుచితం కాదు.

అప్పుడు మేము స్కూల్ ఫైనల్ చదువుతున్నాము. 'లోకల్‌ఫండ్ హాస్పిటల్'లో నాగరత్నం అనే ఓ యంగ్ విడో, మిడ్‌వైఫ్‌గా పనిచేసేది. రంగు నలుపైనా నాజూగ్గానే వుండేది తెల్లచీరా. తెలజాకెట్టు తొడుక్కుని. కన్నజోడు సవరించుకుంటూ. ఆకు జోళ్ళు చప్పుడు చేసుకుంటూ. వొయ్యారంగా నడివీధిలో నడిచిపోతోంటే అందరి కళ్ళూ ఆమె పైనే వుండేవి.

లోకల్ ఫండ్ హాస్పిటల్లో లోకనాథం అనే ఓ అరవాయన డాక్టర్‌గా వుండేవాడు. వయసు యాభై ఏళ్లున్నా వయసుమళ్ళిన వాడిలా కనిపించేవాడు కాదు. ఆయనగారికి నాగరత్నం యీడు కూతురుంది. అయినా అతగాడు నాగరత్నంమీద కన్నేశాడు. అదను చిక్కినప్పుడల్లా పరాచికాలాడేవాడు. మొదట్లో అతగాడి అభిమతం అర్థమయ్యేది కాదు నాగరత్నానికి. పరాచికాలు ముదిరి పరాకాష్ఠనందుకుంది. వాహ్యాళికని బయలుదేరి చీకటిపడే వేళకు నాగరత్నం ఇల్లు చేరుకునేవాడు. పెద్దమనిషి కదా అని ఇంట్లోకి రానిస్తే ప్రణయంలోకి దిగేవాడు. పెద్దవాడు పైగా తనకు అధికారి - ఏం చెయ్యాలో అర్థమయ్యేదికాదు నాగరత్నానికి.

ఈ ముసలిపీనుగ బారినుండి ఎలా తప్పించుకోవాలో తోచక మా సత్యంగాడి శరణుజొచ్చింది నాగరత్నం.

సత్యంగాడు అభయహస్తం చూపించాడు.

ఆ సాయంత్రం వాహ్యాళికని బయలుదేరిన లోకనాథం నాగరత్నం ఇల్లు చేరుకున్నాడు. తొయ్యగానే తలుపు తెరుచుకుంది. మంచంపై ముసుగు తన్ని పడుకునివున్న ప్రేయసిని చూడగానే లోకనాథం గారి గుండెలు బావురుమన్నయ్.

"ఏమయింది రత్నం వొంట్లో బాగోలేదా?" అంటూ ఆత్రంగా పరుగెత్తుకెళ్ళి భుజంమీద చెయ్యి వేశాడు.

నాగరత్నం జవాబుచెప్పలేదు. కోపంగా భుజంమీది చేతిని విసిరికొట్టి పక్కకి తిరిగి పడుకుంది.

డాక్టర్‌గారికి విషయం అర్థమైపోయింది.

"ప్రణయకోపమా?.. నావల్ల ఏం అపచారం జరిగింది రాణీ!" అంటూ ప్రేమగా నాగరత్నం గెడ్డాన్ని అందుకోబోయ్యాడు ప్రేమికుడు.

"మీకోసం నే నెంతగా తపించిపోతున్నానో మీకేం తెలుసు?" అంటూ వెనక్కి తిరిగి. "రా రాజా! రా! నన్ను గట్టిగా కావులించుకో! బిగికౌగిట చేర్చి మీ మధురాధరసుధని కుమ్మరించు రాజా!" అంటూ అమాంతం జుట్టుపట్టుకుని మీదికి లాక్కుంది.

బోరగిల మీదపడ్డ ముసలిరాజు. రాణీగారి ముఖంలో పుట్టుకొచ్చిన మీసాలుచూచి విభ్రాంతిపోయ్యాడు. ఈ రహస్యం అర్థంచేసుకునేలోగా ఆయనగారి వొళ్ళు హూనమైంది.

"ముసలితొత్తువి. నీకు ముండకావాలా? కూతురులాంటిదాన్ని వెంటపడి అల్లరి చేస్తావా? మరెప్పుడయినా యిలాంటి వెర్రివేషాలు వేశావంటే గుట్టు బైటపెట్టి నలుగుర్లో పరువు తీస్తాను. జాగ్రత్త వెళ్ళిపో!" అన్నాడట సత్యం జారిపోయిన పమిటను సద్దుకోకుండానే.

వొదిలిందే చాలని ఇంటికి బుద్ధి చెప్పాడట డాక్టర్ మహాశయుడు. తరువాత ఆయనగారు ఆమెజోలికి వెళితే వొట్టు! నాగరత్నం పేరు వింటేనే హడలి ఆమడదూరం పారిపొయ్యేవాడు.

ఆ సంఘటన జరిగిన మరుమాసమే నాగరత్నం అక్కడ్నించి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని మరో ఊరికి వెళ్ళిపోయింది. డాక్టర్‌గారికి నాగరత్నం పీడ వొదిలినా సత్యంగాడిబెడద వొదల్లేదు దార్లో ఎక్కడేనా కనిపిస్తే మర్యాదగా విష్ చేసి. "నాగరత్నం ఉత్తరాలు రాస్తోందా మేష్టారూ!" అనేవాడు సత్యం! పాపం డాక్టర్‌గారి ముఖం మాడిపొయ్యేది. తనలో తాను గొణుక్కుంటూ కంగారుగా పరుగు లంకించుకునేవాడు డాక్టర్. సత్యంగాడు విరగబడి నవ్వుకునేవాడు.

మరోసారి మరో తమాషాసంఘటన జరిగింది.

ఎంబెరుమాళ్ళనే ఓ హెడ్‌కానిస్టేబుల్ కొత్తగా వచ్చాడు మావూరికి. మనిషిలో ఆడంగి పోలికలున్నా నవ్వుతూనే గొంతులు కోసేరకం. డబుల్స్ వెళ్ళే కుర్రాళ్ళని పిలిచి. సైకిల్‌ని స్టేషన్‌కి తీసుకుపొయ్యేవాడు. ఒకటో. అరో చేతిలో పెడితే వొదిలేసేవాడు. డబ్బు అవసరమైనప్పుడల్లా ఎవడి నెత్తినో చెయ్యి పెట్టేవాడు. కూరలూ, పెరుగు బుట్టా అమ్మే పల్లెపడుచుల్ని తెగ ఏడిపించేవాడు.

ఓ సాయంత్రం అయిదారుగురు కుర్రాళ్ళు కలిసి ఏటివొడ్డున ఇసకలో కూలబడి కబు

చెప్పుకుంటున్నాం. ఎంబెరుమాళ్ళు అక్కడికి తయారయ్యాడు.

అన్ని అవలక్షణాలకు తోడు ఎంబెరుమాళ్ళకి పత్తికూడా ఉందన్న విషయం అప్పటిదాకా మాకు తెలీదు.

"ఏ య్యే.య్యేంజేస్తున్నా రిక్కడ ?" అంటూ అధార్టీ వెలగబోశాడు.

మాలో సత్యంకూడా ఉన్నాడన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వాడి ప్రశ్నకి వెంటనే అందుకున్నాడు. "ఛో- ఛో- బ్ఫోంచే మ్తున్నాం తింటావా ?" అంటూ చేతినిండా ఇసుక తీసుకున్నాడు.

ఎంబెరుమాళ్ళు తోకత్రొక్కిన త్రాచులా చర్రున లేచాడు.

"ఏయ్ ! ఎమిటా తలబిరుసు మాటలు ?" అంటూ వొంగి సత్యంగాడి కాలరు పట్టుకున్నాడు.

తక్షణం సత్యంగాడి చెయ్యి మెరుపులా పని చేసింది. ఎంబెరుమాళ్ళు వెల్లికిల పడ్డాడు. సత్యంగాడు అమాంతం పైకిలేచి ఎంబెరుమాళ్ళని కాలరు పుచ్చుకు పైకిలేపి "తిరిగిచూడకుండా తక్షణం యిక్కడ్నించి వెళ్ళిపో. లేకపోతే వళ్ళు హూణం కాగలదు." అంటూ గబుక్కున వెనక్కి తిప్పి ముందుకు నెట్టాడు.

ఎంబెరుమాళ్ళు ముందుకు తూలి పడబోయి సంబాళించుకుని కారాలు మిరియాలు నూరుతూ వెళ్ళిపోయాడు.

ఆసంఘటన జరిగిన్నాటినుండీ ప్రత్యేకంగా సత్యంగాడిమీదా, వాడి మిత్రులమైన మామీదా పగబట్టాడు. అదనుకోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూడసాగాడు ఎంబెరుమాళ్లు.

వాడి వాలకాన్ని అర్థం చేసుకున్న సత్యం మరీ రెచ్చిపొయ్యాడు. వాడికి బాగా బుద్ధిచెప్పాలని నిశ్చయించుకున్నాడు.

ఆ సాయంత్రం మిత్రులందరం ప్లేగ్రౌండులో బైటాయించి ఏవో కబుర్లు చెప్పుకుంటున్నాం. గ్రౌండు నానుకొనేవుంది ట్రంకురోడ్డు. సైకిలెక్కి ట్రంకురోడ్డంతా వీరవిహారం చేస్తున్నాడు ఎంబెరుమాళ్ళు. సత్యంగాడి బుర్ర మెరపులా పనిచేసింది.

"ఒరేయ్ ! ఇప్పుడేవస్తా !" అంటూ అమాంతం లేచి పక్కనే వున్న జాన్‌గాడి సైకిల్‌మీదికి లంఘించి, రోడ్డుకేసి దూసుకుపొయ్యాడు.

వీడి వాలకం చూచేసరికి ఏదో అఘాయిత్యం చెయ్యబోతున్నాడన్న విషయం అర్థమైపోయింది. అందరం అక్కడ్నించి లేచి ముందుకి కదిలాం.

ఎంబెరుమాళ్ళు బాలెన్స్ కుదరక నానాతంటాలు పడుతున్నాడు ట్రంకురోడ్డుమీద.

సత్యంగాడు వెనకమల్లుగా వెళ్ళి అమాంతం ఢీ కొట్టేశాడు. సైకిళ్ళు ట్రంకురోడ్డుమీదా, ఎంబెరుమాళ్ళు రాళ్ళగుట్టమీదా, సత్యం ఇసుక దిబ్బమీద పడ్డారు.

దిబ్బమీద పడ్డ సత్యంగాడు పైకిలేచి బట్ట లయినా దులుపుకోకుండా రాళ్ళగుట్టకేసి పరుగెత్తాడు. ఎంబెరుమాళ్లని పైకిలేపి, "నాకు డాష్ యిచ్చి పడదోస్తావ్రుటా ?" అంటూ వూపిరి సలుపుకో నివ్వకుండా ఆ చెంపా యీ చెంపా వాయించేశాడు.

అంతలో మేమందరం వాళ్ళని చుట్టుముట్టాం.

"చూడండ్రా ! వీడు నాకు డాష్ యిచ్చి పడదోసింది కాక ఏదో వాగుతున్నాడు !" అన్నాడు సత్యం మండిపోతూ.

ఎంబెరుమాళ్లు బిక్కమొహం వేశాడు.

సత్యం అడుతున్నది అసత్యమని మీకుతెలుసు. కాని ఎంబెరుమాళ్ళలాంటి తలపొగరు వెధవలకు బుద్ధి చెప్పాలంటే, అంతకంటే మార్గంలేదు. సత్యాన్ని ఎలా అభినందించాలో మాకు తోచడం లేదు.

చూస్తుండగానే మా చుట్టూ జనం గుంపు గూడారు.

"ఏమిటది?.ఏం జరిగింది?" అంటూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథంగారు సైకిల్ దిగారు.

ఆడబోయిన తీర్థం ఎదురైనట్టయింది. విశ్వనాథంగారు కాస్త కచ్చితమైన మనిషి.

"నేను నాదారంట వెళుతోంటే నా సైకిల్‌కి డాష్ కొట్టి పడదోసిందికాక నేను స్టేషన్‌కు రావాలిట సార్ !" అన్నాడు సత్యం.

అవునుసార్. అతడు చెబుతున్నది నిజం.

---

"ఏం ? నోరులేదా ? ఈ దొంగ అర్థ రూపాయి బిళ్ళను ఎలా తీసుకున్నావ్ ?" అని భర్త భార్యను మందలించాడు.

"మీరనేది మరీబావుంది ! దొంగ అర్థ రూపాయికీ, అసలు అర్థరూపాయికీ తేడా తెలీడానికి డబ్బును మీరు ఎప్పుడైనా చూడనిస్తేగా ?" అంది ఆమె చిర్రుబుర్రు లాడుతూ.

---

మే మందరం చూచాం. ఇతగాడికి సైకిల్‌త్రొక్కడమే తెలీదుసార్." అన్నాం మిత్రులందరం ఒక్కసారిగా ఎంబెరుమాళ్లకేసి చూస్తూ.

"అ...అ... అబద్ధం సార్ ! అబద్ధం !..." ఎంబెరుమాళ్లు యింకా ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు.

అంతలో ఇన్‌స్పెక్టర్ ఇలా అన్నాడు.

"ఎవరు నిజమో, ఎవరు అబద్ధమో నేను తేల్చుకుంటాను. మీ రిద్దరూ సైకిలెక్కి ఆ మైలురాయి దాకా వెళ్ళి రండి !"

ఇన్‌స్పెక్టర్ నోట్లోంచి మాట వెలువడగానే సత్యం హుషారుగా సైకిల్‌మీదికి లంఘించి ముందుకి బయలుదేరాడు. హెడ్ కానిస్టేబుల్ ఎంబెరుమాళ్లు పెడల్‌మీద కాలుబెట్టి, వందగజాలు వొంటికాలుమీద సాముచేసి, ఎలాగో సీటుమీద కూలబడి, బాలన్స్ కుదరక చక్రాన్ని అష్టవంకర్లూ తిప్పుతూ, రోడ్డంతా వీరవిహారంచేసి దప్పున క్రిందపడ్డాడు. అక్కడమూగిన జనమంతా ఒక్కసారిగా గొల్లుమన్నారు.

ఇన్‌స్పెక్టర్ విశ్వనాథంగారు అగ్గిబుగ్గయి పొయ్యారు.

"ట్రూట్ ! బుద్ధిలేదూ ? బాలెన్స్ కుదరని వెధవ్వి ఏ మైదానంలోనో యాకవరాదూ ? నలుగురూ నడిచే ట్రంకురోడ్డుమీదనా నీ ప్రతాపం చూపించేది? ఆ కుర్రాడ్ని క్రిందపడదోసిందిచాలక కేసు పెడతానంటావూ ? స్కౌండ్రల్ "

ఇన్‌స్పెక్టర్ ఎడాపెడా చీవాట్లుపెట్టి, సైకిలెక్కి అక్కడ్నించి వెళ్ళిపొయ్యాడు.

పాపం, ఎంబెరుమాళ్ళు బిక్కమొహం పెట్టాడు.

ఇన్‌స్పెక్టర్ అటు వెళ్ళగానే అందరం ఒక్కసారిగా అతగాడి ముఖాన నవ్వేశాం.

"ఇకనయినా బుద్ధితెచ్చుకుని బ్రతుకు బ్రదర్. అంటూ సత్యం, అతగాడి వీపుమీద తట్టి వెనక్కి తిరిగాడు.

అంతే, ఆ తరువాత ఎంబెరుమాళ్లు చాలా జాగ్రత్తగా మసలుకొనేవాడు. సత్యంగాడి పేరు వింటేనే వాడికి సింహస్వప్నం !

సత్యంగాడి జీవితంలో ఇలాంటి సంఘటనలు కో కొల్లలు.

మచ్చుకి మరో సంఘటన కూడా చెప్పుకుని అసలు కథలోకి వెళదాం.

ఓ దఫా మిత్రులందరం కలిసి మా వూరికి ఆరుమైళ్ళ దూరంలోవున్న ఓ పల్లెకి 'ఎక్స్‌కర్షన్' వెళ్ళాం. ఆ వూళ్ళో గంగజాతర పెద్దెత్తున జరుగుతుంది. జాతరకి పక్కనున్న పట్నంలోంచి రకరకాల దుకాణాలు వస్తాయి. రకరకాల మనుషులొస్తారు. రకరకాల వేడుకలు జరుగుతాయి. ఆ వేడుకలు చూడ్డానికే మేమూ వెళ్ళాం. సత్రంలో ఓ గది అద్దెకి తీసుకుని అందరం ఆ గదిలో దిగాం. జాతర మూడురోజులూ వూరంతా చెడ తిరిగి, గంగమ్మని సాగనంపి గది చేరుకున్నాం. మరుసటి రోజే మా తిరుగు ప్రయాణం.

ఆ రాత్రి అందరం గదిలో సమావేశమై ఆ మూడురోజులూ వీధుల్లో తిరిగి కొన్న వింత వింత వస్తువుల్ని బైటపెట్టాం. రంగడు చక్కటి పర్సు కొన్నాడు. అందరం వాడి సెలెక్షన్‌ని అభినందించాం. పక్కలు పరుచుకుని పడుకున్నాం. పడుకున్న పది నిముషాలకే అందరం గుర్రుపెట్టి నిద్రపోసాగాం.

మాలో వేణుగాడికి కాస్త "చేతివాటు" అలవాటుందన్న విషయం సత్యంగాడికి తెలుసేమో. అందరం నిద్రపోతున్నా, వాడుమాత్రం మెలకువగానే వున్నాడు. వేణుగాడు పక్కమీంచి లేవడం. వొంకికి వ్రేలాడుతున్న రంగడి పాంటు జేబులోంచి పర్సుని కొట్టేసి తన పాంటుజేబులో దాచడం, అంతా గమనిస్తూనే వున్నాడు.

తెల్లవారింది. అందరం కాలకృత్యాలు తీర్చుకుని గదిలోకి చేరుకున్నాం.

"ఒరేయ్ రంగారావ్ ! నీ పర్సు యిలా పట్టుకు రారా ! రాత్రి నేను దాన్ని సరిగ్గా చూళ్ళేదు. బావుంటే నేనూ అలాంటిదొకటి కొనుక్కోవాలి" అన్నాడు సత్యం.

రంగడు పాంటు జేబులు గాలించసాగాడు. కాని ఎక్కడుంది పర్సు ?

ఓమాటు తనబ్యాగూ, బెడ్డింగూ వెతికాడు. కాని ప్రయోజనం కనిపించలేదు. బిక్కమొహంపెట్టి నా పర్సు కనిపించడంలేదురా !" అన్నాడు.

"ఎక్కడ పడేశావు ?"

"అబ్బే, రాత్రే గదత్రా మీకు చూపిస్తే గదిలోంచి ఎక్కడికీ వెళ్ళిందే ! నాకు బాగా గుర్తుంది ! పాంటుజేబులో పెట్టాను. తెల్లవారేసరికి మాయమైంది".

"ఏదీకావ్ · పాంటు జేబులో పెడితే ఎక్కడికి పోతుందిరా ? ఇదేమన్నా రైల్వే ప్లాట్‌ఫాం అను కున్నావా ఎవరైనా కొట్టెయ్యడానికి ? నువ్వే ఎక్కడన్నా పడేసుంటావ్" సత్యంగాడు గట్టిగా అరిచాడు.

రంగడు మాట్లాడలేదు. తల గోక్కుంటూ వెళ్ళిపోయ్యాడు. సత్యం తిన్నగా రంగడి దగ్గరికి చేరుకున్నాడు. "అసలే మతిమరుపువెధవ్వి. నీ పాంటే అనుకుని ఎవరి పాంట్లోనో దాచావేమో వెళ్ళి వెతుకు !" అన్నాడు.

రంగడికి ఆ సలహా నచ్చలేదు, వాడికేకాదు. మాక్కూడాను. కాని సత్యంగాడు అంతటితో ఆగలేదు. "నీ కంత బద్ధకమైతే నేనే వెతుకుతాలే !" అంటూ పాంట్లు తగిలించివున్న వొంకీల స్టాండువద్దకు చేరుకున్నాడు. ఒక్కో జేబు గాలించి చివరికివేణుగాడి పాంటు జేబులోంచి బైటకుతీశాడు పర్సుని.

రంగడితోపాటు అందరం ఆశ్చర్యపొయ్యాం.

"చూశావట్రానీ నిర్వాకం ? వేణుగాడి జేబులో దాచి ఊరంతా గాలిస్తే ఎక్కడ కనిపిస్తుంది ?" అని రంగడ్నే దబాయించాడు. వేణుగాడ్ని పల్లెత్తు మాట అన్లేదు.

వేణుగాడి తత్వం సత్యానికి బాగా తెలుసు. 'ఈ పర్సు నీ జేబులోకి ఎలా వచ్చింది ?' అనిఅడిగితే. 'ఏమో నాకేం తెలుసు ?' అంటాడేగాని చస్తే నిజం ఒప్పుకోడు. మొండితనానికి వాడు పెట్టిందిపేరు.

తరువాత ఎప్పుడో వంటరిగా చూచి మెత్తగా చివాట్లు పెట్టాడట. వాడి చివాట్లు వృధాకాలేదు. వేణుగాడు 'చేతివాటు' కొట్టడం మానేశాడు.

ఇప్పుడు సత్యం ఎలాంటివాడో బాగా అర్థమై వుంటుంది. అక్రమాలను మొండిగా యెదుర్కోటం కాదు. అవతలి వ్యక్తిని ఎలా యెదుర్కోవాలో వాడికి బాగా తెలుసు !

అలాంటి సత్యం తనకే జరిగిన ఈ అన్యాయాన్ని ఎలాక్షమించగలడో అర్థంకావడంలేదు !.

అసలు కథలోకి వద్దాం —

సత్యంగాడి ఇంట్లో కోటిగాడనే వ్యక్తి రెండేళ్ళుగా నౌకరీ చేస్తున్నాడు. వాడివల్ల సత్యంగాడికి అట్టే వుపయోగం లేకపోయినా వాడికి. వాడి రోగిష్టి పెళ్ళానికీ, బదేళ్ళ కుర్రాడికీ తిండీ బట్టా సరిపొయ్యేలా చూచుకుంటూ వస్తున్నాడు.

'సత్యంబాబుగోరు దేవుళ్ళాంటి వారుబాబూ ! వార్ని సెయ్యెత్తి దణ్ణం పెట్టుకోవాలి !' అన్న మాటలు కోటిగాడి నోటంట చాలాసార్లు విన్నాం.

అలాంటివాడికి వున్నట్టుండి ఓదుర్బుద్ధిపుట్టింది. సత్యంగాడి రిస్టువాచీ గోల్డుచైనుతో సహా తస్కరించి, షరాబు కొట్లో అమ్మబోతూంటే వస్తువుతో సహా పట్టుబడ్డాడు.

కాని సత్యంగాడు వాడ్ని ముట్టుకోలేదు. పల్లెత్తు మాటన్లేదు.

# రత్నాలరాసులు

## రక్తకన్నీరు

'రక్తకన్నీరు' నాటకంలోని మహా రక్తిగట్టే తుట్టతుద ఘట్టంలో, కామదాహంతో పరస్త్రీ వ్యామోహంతో పడి సమూలంగా పతనమైపోయి, కుష్ఠువ్యాధిగ్రస్తుడుగా మారిన నాయకుడు పడే గుండెలవిసిపోయే ఆవేదనా, నరకయాతనా, హృదయం చీల్చుకుని బైటపడే సంపూర్ణ పశ్చాత్తాపం, ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసి, ఎంతటి కఠినుడికైనా కన్నీరు రప్పిస్తాయి. తనను మించినవాడు మరొకడులేడనే అహంభావం ఒక పాపం. ధన మదాంధతతో బీదల్ని చీదరించుకుంటూ, అయినవాళ్ళను సహితం అవమానపర్చి ఇంటినుంచి గెంటివేయడం మరో పాపం. విదేశీ నాగరికతను వికారం పుట్టించే కామక్రీడలతో సమన్వయంచేసి, "కళ" అనే పేరుతో అలవాటు చేసుకున్న స్త్రీ లోలత్వం ఇంకో పాపం. కన్నతల్లిపట్ల కరుణమాని ప్రవర్తిస్తూ చివరికి మామూలు సానుభూతిగూడా చూపించకపోవడం మరీ పాపం. శాస్త్రోక్తంగా వివాహమాడిన లేత ఇల్లాలిని పదరాని ఇదుములపెట్టి, చివరికి తన మంచికోరే ఏకైక మిత్రుడితోనే అక్రమ సంబంధం అపాదించడం మహా పాపం. ఆ కథానాయకుడు పాపాల పుట్ట అనేమాట ఎంత నిజమో, అవన్నీ మానవులందర్లోనూ ఎక్కువ తక్కువ పాళ్ళలోఉన్న పాపాలె ననేమాటా, అంత నిజమే. కాని అన్నిటికీ పరిహారం పశ్చాత్తాపమనీ, ఆ నాయకుడి చిట్టచివరి పశ్చాత్తాపంతో అతడి పాపాలన్నీ పటాపంచలైపోయాయనే మాటమాత్రం నిజంకాదు. పాపాలకు పశ్చాత్తాపమే పరిహారమనే అపోహ ఏనాడు ఎవరికి ఎక్కదేర్పడిందోగాని, ఈ నాటికీ అది నిజంగా చలామణీ అవుతోనేవుంది.

మాటవరసకి—మిత్రులమధ్య అపార్థాలొచ్చి మైత్రి చెడిపోయి వారు విడిపోయారనుకోండి. ఇద్దరూ పశ్చాత్తాపపడి ఎవరింట్లో వారుంటే మళ్ళీ మైత్రి కలిసేదెలా ? ఎదటబడి ఒకరికొకరు క్షమాపణ చెప్పుకోడంతప్ప మరో మార్గమేది ? ఇద్దరూ అభిమానధనులే అయితే, ఎవరో ఓ మధ్యవర్తి సాయంతో మళ్ళీ ఒకటవుతారు

దేవుడికి వ్యతిరేకంగాచేసే కార్యాలు పాపాలని మనకి తెలుసు. వాటిద్వారా మనం దేవుడికి దూరమైపోయామనీ మనకి తెలుసు. కాని ఊరికే పశ్చాత్తాపపడుతూ కూర్చుంటే మళ్ళీ దేవుడితో ఒకటవటం ఎలా? పతనమైపోయిన మానవుడిని మళ్ళీ తనలో ఐక్యపర్చుకోవాలని, అందుకు మధ్యవర్తి తానేఅయి, యేసుక్రీస్తు అనే మానవుడిగా ఈ లోకంలో అవతరించాడు దేవుడు. "అంతటా ఉండే పాపులందరూ పశ్చాత్తాప పడాలని దేవుడాజ్ఞాపించాడు," అంటుంది హోలీ బైబుల్. ఆ పశ్చాత్తాప పడవలసింది సమాజం ముందరకాదు; నీ పాపాలద్వారా ఎవరికి దూరమయావో ఆ దేవుడి దగ్గర. కాని మానవుడు దేవుణ్ణి సమీపించేదెలా ? అందుకు ఓ మధ్యవర్తి కావాలి. అటు దేవుడూ, ఇటు మానవుడూ అయిన ఒక్క యేసుక్రీస్తే ఆ మధ్యవర్తి నేస్తం. 'నేనే మార్గమును' అన్న యేసుక్రీస్తును, నీ క్రీస్తుగా నీవంగీకరించి, ఆయన ముందర పశ్చాత్తాపపడడంతప్ప నీ పాపాలకు మరో పరిహారమార్గంలేదు నేస్తం. ఆలసించకు. ఆలసిస్తే మళ్ళీ నీ జీవితంలో ఆ అవకాశం రాకపోవచ్చు.

రానున్న వారం మీ కోసం మరొక రత్నాలరాశి.

—ఎస్. జయకుమార్రావు, ఎం. ఏ.

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబుల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబుల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కారుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోసు ఖర్చులుకూడా మావే.

ఇదీ అడ్రస్ :
ఎస్. జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు : 320
గుంటూరు-4.

19 మీటర్లమీద ప్రతిరాత్రి 7.15 గంIIలకు సువార్తవాణి రేడియో కార్యక్రమాలు వినండి.

15 th Gospel Message Inserted by S. John David Chilakaluripet, Guntur Dt.

వాడు దొంగతనం చేసినట్టు ఋజువు పరిచేందుకు బోలెడన్ని సాక్ష్యాలున్నయ్. అయినా సత్యంగారు వాడిమీద ఎలాంటి చర్యా తీసుకోలేదు. వాట్టినే విడిచిపెట్టేశాడు!

కోటిగాడు బరితెగించిన ఆంబోతులా వూరంతా తెగతిరుగుతున్నాడు. వాడ్నలా వూరిమీదు విడిచిపెట్టడంలో సత్యంగారి అభిమత మేమిటో అర్థం కావడం లేదు.

వెంటనే వాడ్ని కలుసుకుని వాడి అభిమత మేమిటో తెలుసుకోవా లనిపించింది. కాని. టైం లేదు. మామ్మకి సీరియస్‌గా వుందని టెలిగ్రాం అందింది. రైలుకి గంట వ్యవధిమాత్రమే వుంది. సత్యాన్ని కలుసుకునేందుకు వీల్లేదు.

మూటా ముల్లే సర్దుకుని స్టేషన్ చేరుకున్నాను.

మనసు మామ్మగారిమీద లేదు. సత్యంమీదే వుంది. టిక్కెట్టు కొనుక్కుని ప్లాట్‌ఫారంమీదికి చేరుకున్నాను. బండి రావడానికి ఇక పది నిమిషాలుందనగా, ఎదుకబోయిన తీర్థం ఎదురైనట్టుగా సత్యంగాదే ప్రత్యక్షమయ్యాడు. ప్రాణం లేచి వచ్చినట్టయింది. వాడు కనిపించీ కనిపించగానే ప్రశ్నలవర్షం కురిపించాను.

"ఇంతక్రితం కోటిగాడు కనిపించాడు. బరితెగించిన ఆంబోతులా వూరంతా తెగతిరుగుతున్నాడు" అన్నాను.

"అవును! ఉన్న ఉద్యోగం వూడిందిగా! ఇక స్వేచ్ఛగా ఊరంతా తిరగొచ్చు!" అన్నాడు సత్యం.

'వాడిమీద నువ్వు పోలీస్ కంప్లెయింట్ యివ్వలేదా?" అని ప్రశ్నించాను.

సత్యం ఒక్క క్షణం ఆగి. "అవసరం అనిపించలేదు" అన్నాడు ఎక్కడో శూన్యంలోకి చూస్తూ.

"తప్పు చేసినవాడ్ని శిక్షించడం అవసరం కాదా?"

"కాదని ఎవరన్నారు?"

"అయితే కంప్లెయింట్ ఎందుకివ్వలేదు?"

"అమాయకుల్ని శిక్షించడం ఇష్టంలేక!"

"ఏమిటీ — దొంగతనం చేసిన కోటిగాడు అమాయకుడా?"

సత్యం చిన్నగా నవ్వాడు. "వాడు కాదు. వాడిమీద ఆధారపడివున్న రోగిష్టి భార్యా, ఐదేళ్ళ కుర్రాడూను. పోలీస్ రిపోర్టిస్తే కోటిగాడికి నెల రోజులయినా శిక్షపడుతుంది. జెయిల్లో వున్నన్నాళ్లూ వాడికి రోజుకి రెండుపూటలా సంగటి ముద్దయినా గ్యారంటీగా దొరుకుతుంది, కాని వాడిమీద ఆధారపడిన వాడి భార్యకీ, కుర్రాడికీ ఆ గ్యారంటీ లేదు. వాడిమీద రిపోర్టివ్వడంవల్ల శిక్షింపబడేది వాడు కాదు. వాడిమీద ఆధారపడినవాళ్లు. కాదంటావా?" ప్రశ్నార్థకంగా నా కళ్ళల్లోకి చూశాడు.

నా బుర్ర గిర్రున తిరిగిపోయింది.

'నిజమే! కోటిగాడ్ని జెయిలుకి పంపితే శిక్షింపబడేది వాడుకాదు. వానిమీద ఆధారపడిన వాడి రోగిష్టి భార్య! - అతమూ శుభమూ ఎరుగని ఐదేళ్ళ కుర్రాడు.

నేరం ఒకరిదీ, శిక్ష యింకొకరికా?-

అలా అని నేరం చేసినవాడ్ని శిక్షించకుండా విడిచిపెడుతుందా శిక్షాస్మృతి?—

దీనికి పరిష్కార మేమిటి? —

ఆలోచిస్తూ వుండిపొయ్యాను.

ఆకలిగొన్న రక్కసిలా పొగలుగక్కుతూవచ్చి ఆగింది రైలు! ప్లాట్‌ఫారంచూస్తుండగానే జనంతో నిండిపోయింది. దిగేవాళ్ళని దిగనీయకుండా, ఎక్కేవారు ఎగబడసాగారు. సత్యం దగ్గర సెలవుతీసుకొని నేనూ బయలుదేరాను వేటకి.

రైలు నడుస్తున్నంతసేపూ నా బుర్ర ఆలోచనలతో తికమక పడుతూనే వుంది.

సత్యం లాజిక్ బాగానే వుంది!—

నేరంచేసిన ప్రతి వ్యక్తిమీదఆధారపడి బ్రతికే వాళ్లు కొంతమంది వుంటారు. నేరస్తుని శిక్షిస్తే వాళ్ళని రక్షించినట్లే అవుతుంది. అన్నెం పున్నెం యెరుగని ఆ అమాయకులు వీధుల్లోపడతారు. వాళ్ళు బాధపడతారని నేరం చేసినవాడ్ని శిక్షించకుండా వొదిలేయడమేనా? —

నేరస్తుడ్ని శిక్షించడం న్యాయం!

అమాయకుల్ని అనాధల్ని చెయ్యడంఅన్యాయం!

నేరస్తుడ్ని శిక్షించి. అమాయకుల్ని అనాధల్ని చెయ్యడం అన్యాయం!—

అమాయకులు అనాధలవుతారని. నేరస్తుడ్ని వదిలిపెట్టడమూ అన్యాయమే!—

అయితే ఎలా?

ఆలోచించేకొద్దీ అంతు అందడంలేదు.

శిక్షాస్మృతిని సంస్కరించాలో - సంఘాన్ని మరమ్మత్తు చెయ్యాలో అర్థం కావడం లేదు.

అయినా అంత పెద్ద పెద్ద విషయాల్ని గురించి ఇంత చిన్న చిన్న మనుషులు ఆలోచించ కూడదేమో!

అది అపరాధంకూడా కావచ్చు! అందుచేత ఆ విషయాల్ని గురించి ఆలోచించడం మాని సత్యాన్నిగురించి ఆలోచించడం మొదలుపెట్టాను.

సత్యం నిప్పులాంటి మనిషి! —

నిజంకూడా నిప్పులాంటిదే అన్నారు.

నిప్పు సంపర్కంతో పదార్థాలు తమ సహజ గుణాలని కోల్పోవచ్చు! కాని నిప్పు ఎలాంటి పరిస్థితిలోనూ తన సహజగుణాన్ని పోగొట్టుకోదు.

అలాగే సత్యంకూడాను.

పరిస్థితులు మారవచ్చు!

సత్యం మారదు.

అక్రమాల్నీ అన్యాయాల్నీ అతడు చచ్చినా సహించడు.

అయితే ఇప్పుడేమయింది?

'తప్పుచేసినవాడు తప్పక శిక్షింపబడాలి! — క్షమించడమనేది అన్యాయాల్ని సమ్మతించడమే అవుతుంది!' అనే సత్యం యీ నాదేం చేశాడు?

నాకు నవ్వొచ్చింది.

సత్యం ఎంత నిప్పులాంటివాడయినా మనిషే. మనిషికున్న బలహీనతలు వాడికీ వున్నయ్. కను కనే తనవద్ద రెండేళ్ళపాటు నౌకరీచేసిన కోటిగాడ్ని వాడు క్షమించాడు. అతగాడిమీద ఆధారపడిన రోగిష్టి భార్యనీ. ఐదేళ్ళ కుర్రాడ్నిచూచి జాలిపడి వొదిలిపెట్టేశాడు.

నా బుర్రకి ఏదో జవాబు దొరికినట్టే అనిపించింది. అయినా ఏదో అనుమానం పీడిస్తూనే ఉంది.

సత్యంగాడి వ్యక్తిత్వాన్ని అంత తేలిగ్గా కొట్టిపారెయ్యడానికి మనసొప్పుకోలేదు. ఈ విషయాల్ని వాడితోనే చర్చించాలి! వాడి అభిమతమేమిటో తెలుసుకోవాలి!

మనవాడ్ని చూడందే ప్రాణాలు విడవనని మంకుపట్టుపట్టి కూర్చున్న మామ్మగార్ని వంపించి. కర్మక్రతువులు పూర్తిచేసుకుని. ఇల్లు చేరుకునే సరికి నెలరోజులు యిట్టే దొర్లిపోయినయ్.

ఆ సాయంత్రమే బయలుదేరాను సత్యంగాడ్ని కలుసుకునేందుకు. వాడిమీద ప్రయోగించవలసిన ప్రశ్నల పరంపరని వరుసక్రమంలో పేర్చుకుంటూ నడుస్తున్నాను.

తీరా వాడి ఇంటిముందుకి చేరుకునేసరికి కాళ్ళకి బంధాలు పడ్డయ్.



"నమస్కారం బాబయ్యా. ఈ మధ్య వూళ్ళో లేరా. సత్యంబాబుగారు మిమ్మల్ని కలవరిస్తున్నారు. ఎల్లండి బాబయ్యా, ఇంట్లోనే వున్నారు. అంటూ ఎదురొచ్చాడు కోటిగాడు.

మొదట ఆశ్చర్యమేసింది. వెంటనే అసలు విషయం తెలిసిపోయింది ఇంతకాలంగా సత్యంగాడి మీద పేరుకుపోయిన గౌరవం కాస్తా గాల్లో కలిసి పోయింది.

వాడూ మామూలుమనిషే. వాడి వ్యక్తిత్వంలో ఏదో ప్రత్యేకత వుందని భ్రమ పడ్డాను. కోటిగాడి చేతిలో వాడు చిత్తుగా ఓడిపొయ్యాడు. వాడి ఆశయాలూ, ఆలోచనలూ అన్నీ కోటిగాడి ముందు భగ్గున మండి భస్మమై పోయినయ్. వాడు కోటిగాడ్ని క్షమించాడు. వాడిమీద జాలిపడి మళ్ళీ వాడి వుద్యోగం వాడికప్పజెప్పేశాడు.

ఇక వాడ్ని కలుసుకోవలసిన అవసరం లేదు. వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలనిపించింది. ఆగాను అంతలో సత్యంగాడేగుమ్మంలో ప్రత్యక్షమయ్యాడు.

"ఎప్పుడొచ్చావురా! అమ్మమ్మ పోయిందటగా! నువ్వెళ్ళేదాకా వుందా?" ఏవేవో ప్రశ్నలు వెయ్య సాగాడు.

అన్నింటికీ ముక్తసరిగానే జవాబిచ్చాను. వాడితో ముందులా మనసిచ్చి మాట్లాడ్డాని కెందుకో సహించడం లేదు.

వాడు మామూలు సత్యంలా కనిపించడం లేదు.

"ఏమిట్రా అలా వున్నావ్? వొంట్లో బాగో లేదా?"

"బాగోలేకేం? బాగానే వున్నాను." తృంచినట్టు జవాబు చెప్పాను.

"కాదురా. నీలో ఏదో మార్పు కనిపిస్తోంది."

"మార్పు కనిపించేది నాలోకాదు. నీలో నే. తప్పుచేసినవాడు తప్పక శిక్షింపబడాలనీ. క్షమించడం నేరాన్నిసమ్మతించడమే అవుతుందనీ ఏవేవో కబుర్లు చెప్పేవాడివి. ఇప్పుడేమయినయ్ నీకబుర్లు? కోటిగాడ్ని నువ్వు క్షమించడమే కాదు. వాడి మీద జాలికూడా చూపావ్. నీలో ప్రత్యేకత ఏముంది? నువ్వూ మామూలు మనిషివే!" మనసులోని అక్కసునంతా ఒక్కసారిగా కుమ్మరించేశాను.

సత్యంగాడు నాకేసి చిత్రంగా చూడసాగాడు. "ఏమిటీ? నేను కోటిగాడ్ని క్షమించానా? పైగా వాడిమీద జాలికూడా చూపానా? ఏమిట్రా నువ్వంటున్నది?" అమాయకంగా ప్రశ్నించాడు.

"ఏం? నువ్వు వాడ్ని క్షమించలేదా? క్షమించకపోతే వాడిని జెయిలు కెందుకు పంపలేదు?. వాడిమీద జాలి చూపలేదా? చూపకపోతే వాడికి మళ్ళీ వాడి వుద్యోగం ఎలా అప్పజెప్పావ్?"

నా ఆవేశాన్ని అర్థం చేసుకున్నాడల్లే వుంది. గొల్లుమని నవ్వేశాడు సత్యం.

"నువ్వు నన్ను సరిగ్గా అర్థంచేసుకోలేదురా. వాడ్ని నేను క్షమించలేదు. వాడినేకాదు. తప్పుచేసిన వాడ్నెవడ్నీ నేను క్షమించలేదు. క్షమించను కూడా. వాడి శిక్ష వాడనుభవించాకనే వాడి వుద్యోగం వాడికప్పజెప్పాను. ఇందులో ఏముంది జాలి చూపడానికి?" అన్నాడు.

వాడు అంటున్నదేమిటో నాకర్థం కాలేదు.

"కోటిగాడ్ని పోలీసులకే గనక అప్పజెప్పి వుంటే వాడు అనుభవించవలసిన శిక్ష ననుభవించి వుండేవాడు కాదు. సంగటిముద్దలతో కడుపునింపుకుని, తను చెయ్యగలిగిందేమీ లేదుగనక, భార్యాపిల్లల్ని గురించి బెంగ పాడుచేసుకోకుండా, విశ్రాంతిగా, నాలుగు గోడలమధ్యా గడిపేసేవాడు, ఒకవేళ ఆలోచించినా, ఇంత విశాల ప్రపంచ ... రనాథల్ని ఆదుకునేవాళ్ళే వుండరా? పుట్టించినవాడు పూరిమేపకపోతాడా? అని తనకు తాను ధైర్యం చెప్పుకునేవాడు. కాని ఇప్పుడో?—

"దొంగగా తలెత్తుకు తిరగలేక, చెయ్యడానికి వుద్యోగంలేక, చెయ్యి చాపడానికి అభిమానం చాలక, తినడానికి తిండిలేక, నక నక లాడే పెళ్ళాం, కళ్ళల్లో ప్రాణం పెట్టుకున్న పసిగుడ్డూ కళ్ళెదుట కదులాడుతోంటే చూస్తూ ఏమీ చెయ్యలేక, చేజేతులా చెడగొట్టుకున్న జీవితాన్ని మరమ్మత్తు చేసుకునే మార్గం తెలీక ఎంతగా విలవిలలాడిపోయి వుంటాడో ఆలోచించావా?

"మానవుడికి యింతకంటే శిక్షవుందా? వాడి జీవితంలో అడుగుపెట్టి మొన్నటికి సరిగ్గా నెల రోజులు పూర్తి అయినయ్. వాడు చేసిన నేరానికి విధించవలసిన శిక్షే విధించబడింది. శిక్ష పూర్తి కాగానే వాడి ఉద్యోగం వాడి కప్పజెప్పాను. పోలీసులకి రిపోర్టిచ్చి వాడ్ని జెయిల్లోనే గనక పెట్టి వుంటే వాడుచేసిన నేరానికి తగిన శిక్ష అక్కడ లభించేదికాదు. అంతేకాదు. అమాయకుల్ని అన్యాయంగా శిక్షించామన్న ఆత్మక్షోభకు గురిఅయ్యేవాళ్ళం! దీన్ని జాలిచూపడమేనంటావా?" సత్యంగాడు నా కళ్ళల్లోకి సూటిగా చూశాడు.

నా కళ్ళముందు ముసురుకున్న చీకట్లు చెరిగి పోయినట్టయింది.

ఇప్పుడు సత్యం అసలు సత్యంలాగా కాదు. అంతకంటే ఐదురెట్లు పెరిగినట్లు కనిపించాడు!—

"నువ్వు నిజంగా నిప్పులాంటివాడివిరా!" అంటూ అమాంతం కౌగిలించేసుకున్నాను.

★




## శతకళ్యాణోత్సవం!

ధన్‌బాద్‌లో గనికార్మికుడయిన దుర్గామోచి ఒక క్రొత 'రికార్డు' నెలకొల్పాడు. దీనిని భావిలో ఎవరూ 'బ్రేక్' చెయ్యక పోవచ్చు కాకపోతే ఇది ఎప్పటికీ చెక్కు చెదరకపోవచ్చు.

ఆ రికార్డు ఏమిటంటే అతను తన నూరవ పెళ్ళి ఈమధ్యనే చేసుకొన్నాడు. అతని కులంలో అతిసులభంగా విడాకులు ఇవ్వడానికి సదుపాయాలు ఉన్నయి కనుక. ఇలా పెళ్ళి చేసుకుని రెండునెలలు కాపురం చేసి అలా విడాకులు ఇచ్చి క్రొత్తపెళ్ళికి సిద్ధమవుతున్నాడు.

## కారెక్కించిన నౌఖరీ!

గాంధీ శతజయంతి సందర్భంలో మన దేశం సాధించిన 'ప్రగతి'కి ఒక మచ్చుతునక బొంబాయిలోని ప్రాంతీయ రవాణా కార్యాలయంనుంచి తీసుకోవచ్చు. అక్కడ పనిచేసే ఒక నౌఖరు అంటే 'నాల్గవతరగతి అధికారి' ఆఫీసుకి ప్రతిరోజూ తనస్వంత కారులోవచ్చి వెళ్తూవుంటాడుట.

అంతేకాక కారులో వచ్చి వెళ్ళేనౌకరికి బొంబాయిరోడ్లమీద తిరిగే ఆరు టాక్సీలు వున్నాయట.

దీనికి మూలకారణం ఏమిటయ్యా అంటే సదరు ప్రాంతీయరవాణా కార్యాలయంలో కరప్షన్ అనే కల్పవృక్షం వుండడమేనట!

మరి నౌఖర్లు కారుమీద వస్తూవుంటే అధికార్లు ఎలావస్తున్నారో ఆఫీసుకి!!

## పోలీసు స్టేషన్లో సారాయిబుడ్డ ప్రసవం

మద్రాసు రాయపురంలో అక్టోబర్ 11న 30 సం॥ల రాజం, 38 సం॥రాల అంగమ్మాళ్ నడుస్తున్నారు. ఇద్దరూ గర్భవతులా కనబడుతున్నారు. ఆపలించకుండా ప్రేగులు లెక్కపెట్టే పోలీసులు వారిని అనుమానించి శోధించగా విదేశీమద్యం 14 బుడలో బయటపడింది.

తమిళనాడులో మద్యనిషేధం ఇంకా అమలులోవుంది. కనుక స్త్రీలు ఎలా కష్టపడవలసివసోందో కళైనర్ కరుణానిధి గమనించడము మంచిది

—టి. ప్రసాద్